

బుధవారం 22, జులై 2026 www.prajajyothinews.com పేజీలు :10


## ప్రభుత్వ విప్ విజయరమణరావుకు రాష్ట్ర మంత్రి హోదా



పెద్దపల్లి, ప్రతినిధి జూలై 21 (ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావుకు రాష్ట్ర మంత్రి (మంత్రి ఆఫ్ స్టేట్) హోదా కల్పిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ విప్‌లుగా ఉన్న యెన్నం శ్రీనివాస్ రెడ్డి, వేముల వీరేశంలకు కూడా ఇదే హోదా కల్పిస్తూ జి. ఓ. ఆర్. టి. నెం. 1064ను విడుదల చేసింది. ఉత్తర్వుల ప్రకారం స్టేట్ వారెంట్ ఆఫ్ ప్రిసిడెన్స్‌లోని ఆర్టికల్--18 ప్రకారం రాష్ట్ర మంత్రి హోదాకు సంబంధించిన అధికారిక ప్రోటోకాల్‌లు, మర్యాదలు విజయరమణరావుకు వర్తించనున్నాయి. ప్రభుత్వ విప్‌గా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధి, శాసనసభలో ప్రభుత్వ తరఫున బాధ్యతలు సమర్థంగా నిర్వర్తిస్తున్న విజయరమణరావుకు రాష్ట్ర మంత్రి హోదా కల్పించడం పట్ల పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస



## ప్రజా భద్రతే లక్ష్యం.. ప్రజల భాగస్వామ్యంతోనే..

# సమర్థ పోలీసింగ్

-ఇల్లందకుంటలో సీసీ కెమెరాల ప్రారంభం
- వనమహోత్సవంలో సీపీ గౌష్ ఆలం మొక్కలు నాటివేత -- విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, వాహనదారులకు హెల్మెట్ల పంపిణీ

ఇల్లందకుంట, జూలై 21 (ప్రజాజ్యోతి): ప్రజల సహకారంతోనే సమర్థవంతమైన పోలీసింగ్ సాధ్యమవుతుందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పేర్కొన్నారు. మంగళవారం ఇల్లందకుంట మండలంలో పర్యటించిన ఆయన ప్రజా భద్రత, పర్యావరణ పరిరక్షణ, రోడ్డు భద్రత, పోలీసింగ్ బలోపేతానికి సంబంధించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఇల్లందకుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా నిఘా వ్యవస్థను ప్రారంభించిన సీపీ

## ప్రభుత్వ సేవల నాణ్యత పెంపే లక్ష్యం

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



రామగిరి, జూలై 21 (ప్రజాజ్యోతి) : ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా, నాణ్యంగా ప్రజలకు అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం కమాన్‌పూర్, రామగిరి మండలాల్లో విస్తృతంగా పర్యటించిన ఆయన గుండారం ఎంపీపీఎస్ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కమాన్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నూతన తహసీల్దార్ కార్యాలయం, ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియ, పెంచికల్‌పేట్ సింగరేణి భూములు, రామగిరి నూతన తహసీల్దార్ కార్యాలయం, మేడిపల్లి ప్రతిపాదిత ఇండస్ట్రియల్ పార్క్ స్థలాన్ని పరిశీలించారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు చదవడం, రాయడం వంటి ప్రాథమిక నైపుణ్యాలు అలవర్చేలా చర్యలు తీసుకోవాలని, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ యువకుని మృతి

### ఒక ప్రమాద సంఘటన మూడు కుటుంబాల్లో తీరని విషాదం

గంభీరావుపేటజూలై 21 (ప్రజా జ్యోతి) ఒక రోడ్డు ప్రమాద సంఘటన మూడు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ గంభీరావు పేట మండల కేంద్రానికి చెందిన దుంపల వికాస్ (23) యువకుడు మంగళవారం ఉదయం మృతి చెందారు. మండల కేంద్రానికి చెందిన బంగ్లా అన్వేష్, కోట అనిల్, దుంపల వికాస్ అను స్నేహితులు గత నెల 26న కారులో కామారెడ్డికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో మాచారెడ్డి మండలం లచ్చపేట శివారు వద్ద సమీపంలో కారు అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టారు. సంఘటన లో







## పనులు సకాలంలో పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
-పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష సమావేశం

వేములవాడ,జులై,2:ప్రజాజ్యోతి. వేములవాడ నియోజకవర్గ పరిధిలో వివిధ అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు.మంగళ వారం

# ఆర్జీ-3 ఏరియాలో మెగా ప్లాంటేషన్ డ్రైవ్




రామగిరి, జూలై 21 (ప్రజాజ్యోతి): పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన ప్రకృతిని అందించవచ్చని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "ఏక్ పెడ్ మాకే నామ్" కార్యక్రమంలో భాగంగా, కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ, కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా మంగళవారం "మాసివ్ ప్లాంటేషన్ డ్రైవ్" నిర్వహించారు. ప్రతి ఏరియాలో 10 వేల మొక్కలు నాటే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా రామగుండం-3 ఏరియాలోని ఓసీపీ-1, ఓసీపీ-2 ఉపరితల గనుల ఆవరణలో విస్తృతంగా మొక్కలు నాటారు. ఓసీపీ-2 గని ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో జీఎం సుంకర మధుసూదన్ మొక్క నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఇప్పటికే లక్షలాది మొక్కలను నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఉద్యోగులతో పాటు పరిసర గ్రామాల ప్రజల్లోనూ పచ్చదనంపై అవగాహన కల్పిస్తూ మొక్కలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కనీసం ఒక మొక్కనైనా నాటి, దానిని సంరక్షించడం ద్వారా జీవవైవిధ్య పరిరక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం. రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎస్వోటు జీఎం ఎం. రామ్మోహన్, ఏరియా ఇంజనీర్ ఎ. ఉదయభాస్కర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె. రాజశేఖర్, ఏరియా పర్యావరణ అధికారి పి. రాజారెడ్డి, వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ ఆందోళన



పెద్దపల్లి, ప్రతినిధి జూలై 21 (ప్రజాజ్యోతి): నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని, ఎన్టిఏను రద్దు చేయాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం పెద్దపల్లి అంబేద్కర్ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై పోలీసుల చర్యలను ఖండించారు. గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్టిఏను రద్దు చేసి రాష్ట్రాలకే నీట్ పరీక్షల నిర్వహణ బాధ్యత అప్పగించాలని, విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మామిడిపల్లి అరవింద్, నాయకులు బాలాజీ, నరేష్, ప్రణయ్, రఘు, రాజ్‌కుమార్, నవీన్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షంలో సైతం జర్నలిస్టుల గర్జన...

-అక్రిడిటేషన్కార్డులజాప్యంపైప్రభుత్వానికిగట్టిహెచ్చరిక

-అర్హులందరికీ వెంటనే కార్డులు ఇవ్వాలని డిమాండ్



**వేములవాడ,జులై.21:ప్రజాజ్యోతి.** అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల మంజూరులో జరుగుతున్న తీవ్ర జాప్యానికి నిరసనగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టి.యు.డబ్ల్యు.జె - ఏచ్143) రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన "చలో కలెక్టరేట్" కార్యక్రమం భారీ విజయాన్ని సాధించింది. జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సామల గట్టు నాయకత్వంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన జర్నలిస్టులు భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కలెక్టరేట్ వద్దకు చేరుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా మాట్లాడుతూ, అధికారులు, పాలకుల నిర్లక్ష్యం కారణంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో అర్హులైన జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయకుండా నెలల తరబడి పెండింగ్‌లో ఉంచడం వల్ల జర్నలిస్టులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రయాణ సౌకర్యాలు, ఇతర అధికారిక గుర్తింపు ప్రయోజనాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు నెలల్లో బస్సు పాస్‌ను ఆరుసార్లు రెన్యువల్ చేయించుకోవాల్సిన దుస్థితి రావడం తెలంగాణ జర్నలిస్టు సమాజాన్ని అవమానించే చర్యేనని మండిపడ్డారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వ్యవహరిస్తున్న జర్నలిస్టులు అక్రిడిటేషన్ కార్డుల కోసం భారీ వర్షంలోనూ రోడ్డెక్కాల్సిన పరిస్థితి ప్రజాస్వామ్య ప్రభుత్వానికి ఏమాత్రం మంచిది కాదని హెచ్చరిస్తూ, ప్రభుత్వం ఇకనైనా స్పందించి అర్హులందరికీ వెంటనే పారదర్శకంగా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల భారీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ధర్నా జరుగుతున్న విషయం తెలుసుకున్న కలెక్టరేట్ అధికారి అక్కడికి చేరుకుని నాయకుల నుంచి వినతిపత్రాన్ని స్వీకరించారు. సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో నిరసన కార్యక్రమాన్ని విరమించారు. ఈ సందర్భంగా "జై తెలంగాణ... జై జై తెలంగాణ", "జోహార్ తెలంగాణ జర్నలిస్టు అమరవీరులు", "వుయ్ వాంట్ జస్టిస్", "అర్హులైన ప్రతి జర్నలిస్టుకు వెంటనే అక్రిడిటేషన్ కార్డు ఇవ్వాలి" అంటూ జర్నలిస్టులు నినాదాలు చేయడంతో కలెక్టరేట్ ప్రాంతం మారుమోగింది. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు, సీనియర్ జర్నలిస్టులు, ఎలక్ట్రానిక్ , ప్రింట్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి వివేక్‌ను కలిసిన కవ్వంపల్లి



తిమ్మాపూర్,జులై 21( ప్రజాజ్యోతి ) హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో మంగళవారం రాష్ట్ర కార్మిక, ఉపాధి, భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మానకొండూరు నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలు, ప్రజా సమస్యలు, కార్మికులు, ఉపాధికి సంబంధించిన అంశాలపై మంత్రితో ఎమ్మెల్యే సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందించాలని ఎమ్మెల్యే కోరగా, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ప్రభుత్వ విప్ విజయరమణరావుకు రాష్ట్ర మంత్రి హోదా



పెద్దపల్లి, ప్రతినిధి జూలై 21 (ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావుకు రాష్ట్ర మంత్రి (మంత్రి ఆఫ్ స్టేట్) హోదా కల్పిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ విప్‌లుగా ఉన్న యెన్నం శ్రీనివాస్ రెడ్డి, వేముల వీరేశంలకు కూడా ఇదే హోదా కల్పిస్తూ జి.ఓ.ఆర్.టి. నెం. 1064ను విడుదల చేసింది. ఉత్తర్వుల ప్రకారం స్టేట్ వారెంట్ ఆఫ్ ప్రిసిడెన్స్‌లోని ఆర్టికల్--18 ప్రకారం రాష్ట్ర మంత్రి హోదాకు సంబంధించిన అధికారిక ప్రోటోకాల్‌లు, మర్యాదలు విజయరమణరావుకు వర్తించనున్నాయి. ప్రభుత్వ విప్‌గా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధి, శాసనసభలో ప్రభుత్వ తరపున బాధ్యతలు సమర్థంగా నిర్వర్తిస్తున్న విజయరమణరావుకు రాష్ట్ర మంత్రి హోదా కల్పించడం పట్ల పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## 'మోకుదెబ్బ' రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా చేరపెల్లి పరశురాములు గౌడ్



రాజన్నసిరిసిల్ల ప్రతినిధి జూలై 21 (ప్రజాజ్యోతి) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గౌడ కులస్థుల, గీత కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడుతున్న గౌడ జన హక్కుల పోరాట సమితి 'మోకుదెబ్బ' సంఘం తమ నూతన కార్యవర్గాన్ని విస్తరించింది. రాజన్న సిరిసిల్ల జిల్లా, చిన్న బోనాల గ్రామానికి చెందిన శ్రీ చేరపెల్లి పరశురాములు గౌడ్ (తండ్రి: మల్లయ్య గౌడ్) గారిని రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ సంఘం రాష్ట్ర కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకం (19/07/2026) నుండి మూడేళ్ల పాటు అమలులో ఉంటుందని రాష్ట్ర కమిటీ ప్రకటించింది.

**సేవా స్ఫూర్తికి గుర్తింపుగా పదవి**

గత కొన్ని సంవత్సరాలుగా గీత కార్మికుల, గౌడ కులస్థుల సమస్యల పరిష్కారం కొరకు పరశురాములు గౌడ్ నిరంతరం పోరాడుతున్నారు. ఆయన చేసిన సేవలను, పోరాట స్ఫూర్తిని గుర్తించిన మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ, ఆయన సేవలు గౌడ సామాజిక వర్గానికి మరింత ఉపయోగపడే విధంగా ఈ బాధ్యతలను అప్పగించినట్లు స్పష్టం చేసింది.

**హక్కుల సాధనే లక్ష్యంగా..**

ఈ నియామకం సందర్భంగా సంఘ నిబంధనల ప్రకారం క్రమశిక్షణతో పనిచేస్తూ, కింది లక్ష్యాల కోసం పరశు రాములు గౌడ్ కృషి చేయాలని రాష్ట్ర కమిటీ ఆకాంక్షించిందిగౌడ గీత కార్మికుల హక్కుల రక్షణ కోసం నిరంతరం పోరాడటం. రాష్ట్రంలోని గౌడ కులస్థులకు ఆర్థిక, రాజకీయ, సామాజిక, విద్య, ఉద్యోగ రంగాల్లో జనాభా నిష్పత్తి (ధమాషా) ప్రకారం దక్కాల్సిన వాటా కోసం నిస్వార్థంగా పనిచేయడం. పార్టీలకు అతీతంగా రాష్ట్రంలోని గౌడ సామాజిక వర్గాన్ని ఏకం చేసి హక్కుల సాధన దిశగా ముందుకు తీసుకెళ్లడం. ఈ నియామక పత్రంపై గౌడ జన హక్కుల పోరాట సమితి 'మోకుదెబ్బ' రాష్ట్ర అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ (బి.ఎ) మరియు రాష్ట్ర సెక్రటరీ జనరల్ రాగుల సిద్ది రాములు గౌడ్ సంతకాలు చేశారు. పరశురాములు గౌడ్ నియామకం పట్ల జిల్లాలోని గౌడ సంఘాల నాయకులు మరియు గీత కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు చెరపేల్లి పరశురాములు గౌడ్ గారు మాట్లాడుతూ నాపై ఈ బాధ్యతలు ఉంచినందుకు రాష్ట్ర అధ్యక్షుల వారికి మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ గారికి మరియు రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

## 'కొట్టినవారే బాధితులమంటూ అసత్యప్రచారం చేస్తున్నారు'

--ఆరోపణలు కాదు ఆధారాలు చూపెట్టాలి

--నిందితుల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

--సుమన్‌టీవీ జర్నలిస్టు సోమ శ్రీకాంత్




**పెద్దపల్లి ప్రతినిధి జూలై 21 ప్రజా జ్యోతి:** తనపై దాడికి పాల్పడిన వ్యక్తులు 'దొంగే దొంగ అన్నట్లుగా.. కొట్టినవాడే అరుస్తున్నట్లుగా' వ్యవహరిస్తున్నారని సుమన్‌టీవీ జర్నలిస్టు సోమ శ్రీకాంత్ ఆరోపించారు. తనపై దాడి చేసిన అనంతరం తామే బాధితులమన్నట్లు ప్రచారం చేయడంతో పాటు, తనపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ వ్యవహారంలో డీసీహెచ్‌వో వారికి వత్తాసు పలుకుతున్నట్లు కనిపించడం విచారకరమని పేర్కొన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో మాట్లాడిన శ్రీకాంత్, తనపై చేసిన ప్రతి ఆరోపణకు ఆధారాలు చూపించాలని సవాల్ విసిరారు. తాను ఎప్పుడూ ఎవరైనా మద్యం సేవిస్తున్న సమయంలో ఫొటోలు లేదా వీడియోలు తీయలేదని, ఎవరినీ ఫోన్ ద్వారా బెదిరించలేదని స్పష్టం చేశారు. అలాంటి ఆరోపణలు నిజమైతే సంబంధిత ఫొటోలు, వీడియోలు లేదా కాల్ రికార్డింగ్స్‌ను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తాను కేవలం డీసీహెచ్‌వోను కలిసి, అవుట్‌పేషెంట్ కేర్ సిబ్బందిలో కొందరు మద్యం సేవిస్తున్నారనే సమాచారం అందిందని, వారు ఆ సమయంలో విధుల్లో ఉన్నారా లేదా అనే విషయాన్ని మాత్రమే అడిగానని తెలిపారు. దీనిపై డీసీహెచ్‌వో సంబంధిత సూపర్‌వైజర్‌ను పిలిచి డ్యూటీలో ఉన్న సిబ్బంది వివరాలు తెలుసుకున్నారని చెప్పారు. అనంతరం డ్యూటీలో ఉన్నారని గుర్తించిన 14 మంది సిబ్బందికి తన గురించి సమాచారం చేరడంతో, వారు తన ఇంటి వద్దకు వెళ్లి రెక్కి నిర్వహించారని, తన భార్య, తల్లితో దుర్భాషలాడారని ఆరోపించారు. ముందస్తు ప్రణాళిక ప్రకారమే తనపై హత్యాయత్నానికి పాల్పడ్డారని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగానే నన్ను రబ్బాన్ హోటల్ వద్దకు పిలిపించి, ముకుమ్మడిగా నా పై దాడి చేసి హత్య చేయాలని చూశారని అన్నారు. తనపై జరిగిన దాడికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌లు, కాల్ రికార్డింగ్స్‌తో పాటు ఇతర ఆధారాలను మీడియా సమావేశంలో శ్రీకాంత్ చూపెట్టినాడు. నాపై హత్యయత్నం చేసినట్లుగా బలమైన సాక్ష్యాధారాలు ఉన్నప్పటికీ నిందితులపై చర్యలు తీసుకోవడంలో ఆలస్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో నిందితులకు ఎవరి అండదండలు ఉన్నాయో ప్రజలకు తెలుసని వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా తనపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, పోలీసు అధికారులను ఆయన కోరారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త కొంకటి లింగమూర్తి మాట్లాడుతూ, ప్రజలకు వాస్తవాలను చేరవేయాల్సిన మీడియా ప్రతినిధులపై దాడులు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. జర్నలిస్టుల భద్రతకు ప్రభుత్వం హామీ ఇవ్వాలని, దాడికి పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రమేష్, శ్రీనివాస్, సురేష్, రాజు, ఇల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యం పై దాడిని ఖండించాలి



### – కేంద్ర విద్యా శాఖ మంత్రిని తక్షణమే భర్తరఫ్ చేయాలి...

### – తుమ్మడి హట్టి వద్ద ప్రభుత్వం డ్యాం నిర్మాణం పూర్తి చేయాలి...

### – సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి జూలై 21 ప్రజా జ్యోతి;** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థ పై దాడిని ఖండించాలని, నీట్ పరీక్ష రద్దుకు కారణమైన కేంద్ర విద్యా శాఖ మంత్రినీ వెంటనే బర్ధరపు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం తుమ్మడి హట్టి వద్ద డ్యామ్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం రోజున పెద్దపెల్లి జిల్లా సిపిఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం రోజున దేశ రాజధాని ఢిల్లీలో నీట్ పరీక్ష లీక్ చేసిన దోషులను శిక్షించాలని విద్యార్థులు, మేధావులు జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తుంటే వారిపై దాడిని సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందని,విద్యార్థులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదని, బిజెపి ప్రభుత్వం నీట్ లీకేజీ పై కేంద్ర విద్యాశాఖమంత్రి నీ వెంటనే మంత్రివర్గంలో నుండి బర్తరఫ్ చేయాలని ప్రధానిమోదీని డిమాండ్ చేశారు. పెద్దపెల్లి, భూపాలపల్లి జిల్లాలకు తలాబున గోదావరి ఉన్న రైతులకుసాగునీటికి, ప్రజలకు త్రాగునీటికి కష్టాలు తప్పడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉమ్మడి హట్టి వద్ద డ్యామ్ నిర్మాణం పూర్తి చేసి రైతులకు సాగునీటిని అందజేయాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్రాల్లోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని ఆగస్టు నెలలో సిపిఐ ఆధ్వర్యంలో పాదయాత్రను చేపడుతున్నామని, సెప్టెంబర్ నెలలో చలో ఢిల్లీ విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ మాట్లాడుతూ జిల్లాలో పార్టీ పటిష్టతకు కలిసికట్టుగా కృషి చేయాలని, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న బ్రాహ్మణ కాండకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహా కార్యదర్శి గోశిక మోహన్, కార్యవర్గ సభ్యులు గౌతమ్ గోవర్ధన్, కే.కనకరాజ్, తాళ్లపల్లి మల్లయ్య, కోడం స్వామి, తాళ్లపల్లి లక్ష్మణ్, మార్నాపురి సూర్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రమంతా అక్రిడిటేషన్లు రాజన్న సిరిసిల్లలో ఎందుకీ జాప్యం?

ఇతర జిల్లాల్లో 70--80% కార్డులు జారీ... ఇక్కడ 20% కూడా పూర్తి కాకపోవడంపై ఆగ్రహం

భారీ వర్షంలోను "చలో కలెక్టరేట్"తో జర్నలిస్టుల గర్జన

అర్హులందరికీ వెంటనే అక్రిడిటేషన్లు ఇవ్వాలని

'చలో కలెక్టరేట్'లో టి.యు.డబ్ల్యు.జె.-హెచ్.143 హెచ్చరిక



**వేములవాడ, జులై. 21: ప్రజాజ్యోతి.** రాజన్న సిరిసిల్ల లో జర్నలిస్ట్ పై వివక్ష ఎందుకు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా మాట్లాడుతూ, రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో అక్రిడిటేషన్ కార్డుల ప్రక్రియ దాదాపు పూర్తయిందని, కానీ రాజన్న సిరిసిల్ల జిల్లాలో మాత్రం అర్హులైన జర్నలిస్టులను నెలల తరబడి నిరీక్షింపజేయడం ఆందోళనకరమన్నారు. ఇతర జిల్లాల్లో దాదాపు 70--80 శాతం వరకు కార్డులు జారీ చేసిన అధికారులు, ఈ జిల్లాలో మాత్రం కనీసం 20 శాతం కూడా పూర్తి చేయకపోవడం వెనుక కారణాలను ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బస్సు పాస్ రెన్యువల్‌తో ఇబ్బందులు అక్రిడిటేషన్ కార్డులు లేకపోవడంతో జర్నలిస్టులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అధికారిక గుర్తింపు, ప్రయాణ సౌకర్యాలకు దూరమవుతున్నారని తెలిపారు. శాశ్వత అక్రిడిటేషన్ లేకపోవడంతో ఆరు నెలల్లోనే బస్సు పాస్‌ను పలుమార్లు రెన్యువల్ చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ప్రజాస్వామ్యానికి మంచిది కాదు...ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే జర్నలిస్టులు తమ హక్కుల కోసం భారీ వర్షంలోనూ రోడ్డెక్కాల్సి రావడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులైన ప్రతి జర్నలిస్టుకు పారదర్శకంగా అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వినతిపత్రం స్వీకరణ ధర్నా విషయం తెలుసుకున్న కలెక్టరేట్ అధికారి అక్కడికి చేరుకుని నాయకుల నుంచి వినతిపత్రాన్ని స్వీకరించారు. సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో నిరసన కార్యక్రమాన్ని విరమించారు. ధర్నా సందర్భంగా "జై తెలంగాణ.. జై జై తెలంగాణ", "జోహార్ తెలంగాణ జర్నలిస్టు అమరవీరులు", "వీ వాంట్ జస్టిస్", "అర్హులైన ప్రతి జర్నలిస్టుకు వెంటనే అక్రిడిటేషన్ కార్డు ఇవ్వాలి" అంటూ నినాదాలతో కలెక్టరేట్ ప్రాంగణం మారుమోగింది. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు పరకాల ప్రవీణ్, రేగుల రాంప్రసాద్, రసూల్, సయ్యద్ అలీ, రాపల్లి సంతోష్, సి హెచ్ దేవరాజు, మల్లికార్జున్, కలీం, దేవేందర్, జిల్లా రమేష్, చౌటుపల్లి వెంకటేష్, రియాజ్ గోవిందు వేణు, బట్టు శ్రీనివాస్, ఫహద్, కంటాల విజయ్, పంపరి నాగరాజు, శ్రీకాంత్, రెడ్డి మల్ల సత్యనారాయణ పోతుల గాంధీ బాబు, జింక శ్రీధర్, వసీం, జనగామ రమేష్, పండుగ స్వామి, సలీం, జితేందర్, విష్ణు గంగాధర్, ఆసిమ్, నయిమ్, సదుమల్ల తిరుపతి, పరుపుల. నారాయణ, ప్రసాద్, సత్యం, రెడ్డిమల్ల. నరసయ్య, కృష్ణ, అజర్, గడ్డం రవి, సంతోష్ తదితర పాత్రికేయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవల నాణ్యత పెంపే లక్ష్యం

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**రామగిరి, జూలై 21 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా, నాణ్యంగా ప్రజలకు అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం కమాన్‌పూర్, రామగిరి మండలాల్లో విస్తృతంగా పర్యటించిన ఆయన గుండారం ఎంపీపీఎస్ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కమాన్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నూతన తహసీల్దార్ కార్యాలయం, ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియ, పెంచికల్‌పేట్ సింగరేణి భూములు, రామగిరి నూతన తహసీల్దార్ కార్యాలయం, మేడిపల్లి ప్రతిపాదిత ఇండస్ట్రియల్ పార్క్ స్థలాన్ని పరిశీలించారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు చదవడం, రాయడం వంటి ప్రాథమిక నైపుణ్యాలు అలవర్చేలా చర్యలు తీసుకోవాలని, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కమాన్‌పూర్ నూతన తహసీల్దార్ కార్యాలయంలో మిగిలిన పనులు పూర్తి చేసి ఆగస్టు 1 నుంచి కొత్త భవనం నుంచే సేవలు ప్రారంభించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఫారాల డిజిటలైజేషన్‌ను గడువులోగా పూర్తి చేయాలని, పెంచికల్‌పేట్ సింగరేణి భూముల వివాదాల పరిష్కారానికి సమగ్ర భూ సర్వే నిర్వహించాలని సూచించారు. కమాన్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు మెరుగుపర్చడంతో పాటు ఓపీ సంఖ్య పెంచాలని, స్టాఫ్ డయేరియా, ఎన్‌సీడీ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే రామగిరి నూతన తహసీల్దార్ కార్యాలయ నిర్మాణాన్ని గడువులోగా పూర్తి చేయడంతో పాటు మేడిపల్లి ఇండస్ట్రియల్ పార్క్‌కు సంబంధించిన ఫెన్సింగ్, అప్రోచ్ రోడ్డు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో కమాన్‌పూర్ తహసీల్దార్ వాసంతి, రామగిరి తహసీల్దార్ సుమన్, ఎంపీడీఓ శైలజారాణి, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఏఈలు వరలక్ష్మి, జగదీశ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# సర్ కార్యక్రమాన్ని 100% పూర్తి చేయడమే లక్ష్యం: ఎక్కటీ రఘుపాల్ రెడ్డి



**వీణవంక, జులై 21(ప్రజాజ్యోతి)** వీణవంక మండలంలో నిర్వహిస్తున్న సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేసి హుజురాబాద్ నియోజకవర్గంలో మండలాన్ని మొదటి స్థానంలో నిలబెట్టాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటీ రఘుపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. సర్ కార్యక్రమంపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘం చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజాస్వామ్య పరిరక్షణలో అత్యంత కీలకమైందన్నారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని పేర్కొన్నారు. ప్రతి బి ఎల్ ఏ , కోఆర్డినేటర్ తమకు అప్పగించిన బాధ్యతలను సేవాభావంతో నిర్వహించాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఒక్క అర్హుడైనా జాబితా నుంచి మిగిలిపోకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలోని సర్ కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేయడంతో పాటు, ప్రతిరోజూ పురోగతిని సమీక్షిస్తూ నిర్దేశిత గడువులో లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తే కార్యక్రమం విజయవంతమవుతుందని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో కీలకమని ఎక్కటీ రఘుపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, ఎండీ సాహెబ్ హుస్సేన్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్ల శ్రీనివాస్, సర్పంచ్ చంద్ర మొగిలి, కాంగ్రెస్ నాయకులు ఎల్లారెడ్డి, నల్ల కొండారెడ్డి, పంజాల సతీష్ గౌడ్, చేపూరి రాజు, పాణిగంటి మధుకర్, పల్లెర్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాతర్లపల్లిలో 'భూ భారతి--రీ సర్వే'పై అవగాహన సదస్సు

## – అడిషనల్ కలెక్టర్, రెవెన్యూ అధికారుల సమక్షంలో గ్రామసభ

**ఇల్లందకుంట, జూలై 21 (ప్రజా జ్యోతి):** ఇల్లందకుంట మండలంలోని పాతర్లపల్లి గ్రామంలో మంగళవారం 'భూ భారతి--రీ సర్వే' పై ప్రత్యేక గ్రామసభ, అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బైరెడ్డి వెంకటరమణ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్‌తో పాటు రెవెన్యూ, మండల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపడుతున్న భూ రీ-సర్వే ద్వారా భూముల సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. భూ రికార్డులను పారదర్శకంగా ప్రక్షాళన చేయడం ద్వారా ప్రతి రైతుకు తమ భూమిపై స్పష్టమైన హక్కులు నమోదవుతాయని వివరించారు. ఈ ప్రక్రియలో రైతులందరూ పూర్తి సహకారం అందించాలని కోరారు. అనంతరం రైతులు అడిగిన సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చి, రీ-సర్వే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీఓ, ఏడి, ఎంపీడీఓ, ఎంఆర్వో, వ్యవసాయ అధికారి, సర్వేయర్లు, జీపీఓ, ఏఈఓ, పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్ చల్లూరి కుమార్, వార్డు సభ్యులు కోడం నవీన్, మొగిలి, రోహిణి, అఖిలతో పాటు గ్రామ రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శీతల భవాని వేడుకల్లో మాజీ జడ్పీటీసీ గంట అక్షిత రాములు యాదవ్



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 21 ప్రజా జ్యోతి:** ఓదెల మండలంలోని లంబాడి తండాలో నిర్వహించిన శీతల భవాని అమ్మవారి వార్షిక వేడుకలు భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఓదెల మాజీ జడ్పీటీసీ గంట అక్షిత రాములు యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా శీతల భవాని అమ్మవారిని దర్శించుకున్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. మండల ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం తండా ప్రజలతో ఆప్యాయంగా మమేకమై వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మహిళలు, యువత, పెద్దలతో కలిసి సంప్రదాయ వేడుకల్లో పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. శీతల భవాని జాతర లంబాడి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని గంట అక్షిత రాములు యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ భూక్యా రాం రెడ్డి, తహసీల్దార్ వనజ, ఎంపీడీవో అనిల్ రెడ్డి, ఎస్సై సనత్ కుమార్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, తండా పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శీతల భవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు, సంప్రదాయ కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు భక్తిపూర్వక వాతావరణంలో నిర్వహించారు.

## ఇల్లందకుంటలో కరీంనగర్ పోలీస్ కమిషనర్‌కు ఘన సన్మానం

### వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దేవస్థానం మాజీ చైర్మన్ ఇంగిలే రామారావు



**ఇల్లందకుంట, జూలై 21(ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట మండల కేంద్రంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ (సీపీ) గౌస్ ఆలంను శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో ఇంగిలే రామారావు పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తలు గొడిశాల పరమేష్, ఎడ్ల కిషన్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు అమరేందర్ రెడ్డి, గుండారపు సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా భద్రతే లక్ష్యం.. ప్రజల భాగస్వామ్యంతోనే సమర్థ పోలీసింగ్

–ఇల్లందకుంటలో సీసీ కెమెరాల ప్రారంభం–

– వనమహోత్సవంలో సీపీ గౌష్ ఆలం మొక్కలు నాటివేత –

– విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, వాహనదారులకు హెల్మెట్ల పంపిణీ





**ఇల్లందకుంట, జూలై 21 (ప్రజాజ్యోతి):** ప్రజల సహకారంతోనే సమర్థవంతమైన పోలీసింగ్ సాధ్యమవుతుందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పేర్కొన్నారు. మంగళవారం ఇల్లందకుంట మండలంలో పర్యటించిన ఆయన ప్రజా భద్రత, పర్యావరణ పరిరక్షణ, రోడ్డు భద్రత, పోలీసింగ్ బలోపేతానికి సంబంధించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇల్లందకుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా నిఘా వ్యవస్థను ప్రారంభించిన సీపీ, గ్రామాల్లో నేరాల నియంత్రణ, దర్యాప్తు, ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు కీలకమని చెప్పారు. ప్రజల సహకారంతో ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటును విస్తరించాలని సూచించారు. వనమహోత్సవ కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు. అనంతరం అత్యవసర పోలీస్ హెల్ప్‌లైన్ నంబర్లు ముద్రించిన ఎగ్జామ్ ప్యాడ్లను విద్యార్థులకు పంపిణీ చేసి, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు అందజేసిన సీపీ, హెల్మెట్ ధరించడం ప్రాణరక్షణకు అత్యంత అవసరమని పేర్కొన్నారు. అనంతరం ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ నిర్వహించి, పెండింగ్ కేసులు, రికార్డులు, దర్యాప్తు, ప్రభుత్వ ఆస్తులు, కోర్ పోలీసింగ్ తదితర అంశాలను సమీక్షించారు. పెండింగ్ కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయడంతో పాటు నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతిపాదిత ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన సీపీ, ప్రజలకు మెరుగైన సేవలు అందేలా నిర్మాణ పనులు త్వరితగతిన చేపట్టాలని సూచించారు. అనంతరం జమ్మికుంట రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసి, కార్యాలయ నిర్వహణ, రికార్డులు, పెండింగ్ ఫైళ్లపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో హుజూరాబాద్ ఏసీపీ మాధవి, హుజూరాబాద్ రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, జమ్మికుంట రూరల్ ఇన్‌స్పెక్టర్ వెంకట్, ఇల్లందకుంట ఎస్సై ఎం. క్రాంతికుమార్, ఇతర పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

# పనులు సకాలంలో పూర్తి చేయాలి

– రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

–పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష సమావేశం



**వేములవాడ,జులై,2:ప్రజాజ్యోతి.** వేములవాడ నియోజకవర్గ పరిధిలో వివిధ అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో సీఆర్ఆర్, ఎంఆర్ఆర్ గ్రాంట్లు, స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్, డీఎంఎఫ్టీ, ఈజీఎస్, సీఆర్ఆర్ ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు వివిధ అభివృద్ధి పను ల ప్రస్తుత స్థితిగతులను విప్‌కు వివరించగా, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పనులు ఎక్కడ ఆలస్యమవుతున్నాయో గుర్తించి వాటిని వేగవంతం చేయాలని, నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఈఈ సుదర్శన్ రెడ్డి, వేములవాడ డిఈ విష్ణు వర్ధన్, చందుర్తి డిఈ పవన కుమారి, కోరుట్ల డిఈ సత్యనారాయణ ఏఈలు మనోహర్, అంజయ్య, సాయి తేజ, జగదీశ్, సుచరిత్ తదితరులు పాల్గొన్నారు..

## విప్ విజయరమణరావుకు రాష్ట్ర మంత్రి హోదా

**సుల్తానాబాద్ జులై 21 (ప్రజా జ్యోతి )** పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణరావుకు రాష్ట్రప్రభుత్వం రాష్ట్రమంత్రి హోదా కల్పించింది. ఈ మేరకు జి.ఓ.ఆర్.టి. నెం.1064ను జారీ చేసింది. దీంతో రాష్ట్ర మంత్రి హోదాకు సంబంధించిన అధికారిక ప్రోటోకాల్స్, మర్యాదలు, సౌకర్యాలు ఆయనకు వర్తించనున్నాయి. ప్రభుత్వ విప్‌గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న విజయరమణరావుకు ప్రభుత్వం ఈ గుర్తింపు ఇవ్వడం పట్ల పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన సేవలకు గుర్తింపుగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల తో నిరుపేదల జీవితాల్లో వెలుగులు

- పేద మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యం.
-చొప్పదండి నియోజకవర్గం లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం.
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



గంగాధర జూలై 21: (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి ప్రజల సొంటింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ ఇండ్లతో నిరుపేదల జీవితాల్లో ప్రభుత్వం వెలుగులు నింపుతోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర ప్రజా కార్యాలయంలో మంగళవారం గంగాధర మండలం కొండయ్యపల్లి గ్రామానికి- 4, ఇస్లాంపూర్ గ్రామానికి-2, రంగారావుపల్లి గ్రామానికి-1 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గం లో ఇప్పటికే 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్టు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించి ఇండ్లు లేని వారికి కేటాయిస్తామని పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గం లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో నిరుపేదల కోసం ఒక్కటంటే ఒక్కటి కూడా కట్టించలేదని గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో నాటి కెసిఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇండ్లు రాని నిరుపేదలు ఆందోళన చెందవద్దని, రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాము,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి మహేందర్,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిరుత మంగ, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమల్ రావు,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పురుమల్ల మనోహర్,మాజీ జెడ్పిటిసి సత్తు కనకయ్య,గునుకొండ బాబు, సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షులు ముద్దం నగేష్,సర్పంచ్ లు వేముల భాస్కర్,బీర్ల ఆనంద్,మల్యాల తిరుపతి,బారాజు ప్రభాకర్ రెడ్డి,పడాల రాజన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు ,ధీకొండ మధు,గుజ్జుల బాపు రెడ్డి,కంకణాల రాజ గోపాల్ రెడ్డి,రొమాల రమేష్, కర్ర బాపు రెడ్డి,వేముల అంజి,కడారి కనకయ్య, చిరుత రమేష్,మెర్గ కొండయ్య,దాతు అంజి,పెంచాల చందు,కోలేపాక మల్లేష్,పౌల్,రేండ్ల రాజి రెడ్డి,చిందం రాజు,దులం అంజయ్య,గడ్డం అంజయ్య,జారతి సత్తయ్య,గుండవేని తిరుపతి కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌లో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

సుల్తానాబాద్, జూలై 21: (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ పట్టణంలో అగ్నిమాపక (ఫైర్) స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని నారాయణపూర్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు మండల రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఫైర్ స్టేషన్ నుంచి అగ్నిమాపక వాహనాలు రావడానికి సమయం పడుతుండటంతో అగ్ని ప్రమాదాల సమయంలో విలువైన సమయం వృథా అవుతోందని తెలిపారు. సుల్తానాబాద్ పట్టణంతో పాటు పరిసర మండలాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో స్థానికంగా ఫైర్ స్టేషన్ అవసరం తెలిపారు. రైస్ మిల్లులు, వ్యాపార సముదాయాలు, విద్యాసంస్థలు, పెట్రోల్ బంకులు, జనావాసాలు అధికంగా ఉండటంతో అగ్ని ప్రమాదాల నివారణకు తక్షణ స్పందన అవసరమని పేర్కొన్నారు. సుల్తానాబాద్‌లో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేస్తే చుట్టుపక్కల మండలాలు, గ్రామాలకు సకాలంలో అగ్నిమాపక సేవలు అందించడంతో పాటు ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించవచ్చని అన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయం మణారావు దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుంచి ఫైర్ స్టేషన్ మంజూరుకు కృషి చేయాలని కోరనున్నట్లు తెలిపారు.



ప్రజల భద్రత దృష్ట్యా ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని మండల రమేష్ విజ్ఞప్తి చేశారు.

## శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో శిక్షణ తరగతులు



తిమ్మాపూర్, జులై 21( ప్రజాజ్యోతి ):- కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సి ఐ టి డి ఎం ఎస్ ఎం ఈ ఎక్స్టెన్షన్ సెంటర్ సహకారంతో నిర్వహిస్తున్న నాలుగు వారాల ఈ ఈ ఎస్ డి పి ఆటో క్యాడ్ అలాగే ఈ మెన్స్ ఎన్ ఎక్స్ శిక్షణ కార్యక్రమం జూలై13 నుండి ఆగస్టు14 వరకు నిర్వహించబడు తుంది. ఇది ముఖ్యంగా మెకానికల్ ఇంజనీరింగ్ మూడవ నాలుగవ సంవత్సరం విద్యార్థుల కోసం రూపొందించబడిం. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన ఎంఎస్ఎంఈ సిఐటిడి ఇంచార్జ్ రామ్మోహన్ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ టెక్నికల్ డ్రాయింగ్స్ సి మెన్స్ ద్ ఎన్ ఎక్స్ ద్వారా త్రీడీ మోడలింగ్ అసెంబ్లీ డిజైన్ పరిశ్రమల్లో ఉపయోగించే ఆధునిక డిజైన్ పద్ధతులు పరిశ్రమలకు అవసరమైన ప్రాక్టికల్ నైపుణ్యాలు గురించి విద్యార్థులకు సమగ్ర విజ్ఞానాన్ని అందజేశారు. అటు తరువాత కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ శిక్షణ విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించి ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచడంలో ఎంతో ఉపయోగపడుతుంది అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల ందరికీ సర్టిఫికెట్స్ అందజేయబడుతుందని తెలియజేశా రు. చివరగా మెకానికల్ విభాగపతి డాక్టర్ సిహెచ్ శశికాంత్ మాట్లాడుతూ ఈ శిక్షణను ప్రతి విద్యార్థిసద్వినియోగం చేసుకోవాలని కొత్త కొత్త నైపుణ్యాలను నేర్చుకొని తమ భవిష్యత్తును మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ విద్యార్థులతో పాటు అధ్యాపకులు,విభాగపదులు అందరూ పాల్గొని విజయవంతం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ యువకుని మృతి

### ఒక ప్రమాద సంఘటన మూడు కుటుంబాల్లో తీరని విషాదం







గంభీరావుపేటజూలై 21 (ప్రజా జ్యోతి) ఒక రోడ్డు ప్రమాద సంఘటన మూడు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన దుంపల వికాస్ (23) యువకుడు మంగళవారం ఉదయం మృతి చెందారు. మండల కేంద్రానికి చెందిన బంగ్లా అన్వేష్, కోట అనిల్, దుంపల వికాస్ అను స్నేహితులు గత నెల 26న కారులో కామారెడ్డికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో మాచారెడ్డి మండలం లచ్చపేట శివారు వద్ద సమీపంలో కారు అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టారు. సంఘటన లో కోట అనిల్ అక్కడికక్కడే మృతి చెందగా, బంగ్లా అన్వేష్, దుంపల వికాస్ లకు తీవ్ర గాయాలు కాగా వారిని హుటాహుటిన హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బంగ్లా అన్వేష్ గౌడ్ తెల్లవారి మృతి చెందాడు. దుంపల వికాస్ చికిత్స పొందుతున్నాడు. యశోద ఆసుపత్రికి తరలించగా 25 రోజులుగా చికిత్స పొందుతూ అపస్మారక స్థితిలో మృతి చెందాడు. మృతి చెందిన యువకులలో ఇద్దరికీ తమ తల్లిదండ్రులకు ఏకైక కుమారులు. చివరికి కారు ప్రమాద సంఘటన లో3 కుటుంబాల లో విషాదఛాయలు పలుము కున్నాయి. ఆయా కుటుంబాలు కుమారుడు మృతి చెందడంతో జీర్ణించుకోలేకపోతున్నారు. ముగ్గురిలో ఒకరు చికిత్స పొందుతూ బయటపడతారు అనుకుంటే మృతి చెందడం గ్రామంలో విషాదఛాయలు చోటుచేసుకున్నాయి. అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు.

## చోరీ కేసుల్లో నలుగురు నిందితుల అరెస్ట్



గంభీరావుపేట జూలై 21 (ప్రజా జ్యోతి) వ్యవసాయ మోటార్ల కరెంట్ వైర్లు, రైస్ మిల్లులోని రైస్ ఇనుప సామగ్రి చోరీ కేసుల్లో నలుగురు నిందితుల ను మంగళవారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. గంభీరావు పేట మండల పరిధిలోని వ్యవసాయ బోర్ల వద్ద అమర్చిన విద్యుత్ మోటార్ల కరెంట్ వైర్లు, రైస్ మిల్‌లోని ఇనుప సామగ్రిని దొంగతనం చేసి విక్రయిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు నర్మాల గ్రామ శివారులోని అగస్త్య ఫుడ్ కంపెనీ సమీపంలో అనుమానాస్పదంగా ఆటోలో సంచరిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా, వారు నేరాలకు పాల్పడినట్లు వెల్లడించారు. అరెస్ట్ అయిన దుబ్బాక మండలానికి చెందిన నూనె నర్సింహులు,నూనె శ్యామల, నూనె నాగమణి లను అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. నిందితులు పాత ఇనుప సామగ్రి, ప్లాస్టిక్ వసువులు సేకరించే పేరుతో వివిధ గ్రామాల్లో తిరుగుతూ, దొంగతనాలకు పాల్ప డుతున్నట్లు తెలిపారు. చోరీకు ఉపయోగించిన ఆటో నెంబర్ టీఎస్ 15 యుబి 2248తో పాటు, చోరీ చేసిన ఇనుప సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై సిహెచ్. శ్రీకాంత్ తెలిపారు.

## నీటి సంరక్షణ, మన భవిష్యత్తుకు రక్షణ



చొప్పదండి, జూలై 21 (ప్రజాజ్యోతి): నీటి సంరక్షణ, మన భవిష్యత్తు రక్షణ అని వర్షపు నీటిని వృధా చేయకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరితా శ్రీనివాస్ సూచించారు. జల్ సంచయి కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘ సభ్యులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేయాలని, జల సమృద్ధి భారతాన్ని నిర్మించాలని అన్నారు. కార్యక్రమంలో కమిషనర్ కీర్తి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టాలి

**– మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



ధర్మారం, జులై 21(ప్రజాజ్యోతి) ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వం-ర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్నందున రైతులు సంప్రదాయ వరి సాగుపై పూర్తిగా ఆధారపడకుండా ప్రత్యామ్నాయ ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలోని రైతు వేదికలో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తక్కువ నీటితో అధిక దిగుబడినిచ్చే ఆరుతడి పంటలను సాగు చేయడం ద్వారా రైతులు నష్టాలను నివారించవచ్చన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు సూచించే పద్ధతులను రైతులు పాటించాలని, ప్రభుత్వం అవసరమైన విత్తనాలు, సాంకేతిక సలహాలు, ఇతర సహాయ సహకారాలను అందిస్తుందని తెలిపారు. రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఇటీవల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పనుల సమయంలో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన కట్ట అశోక్ కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరఫున రూ. 8 లక్షల ఆర్థిక సహాయ చెక్కును మంత్రి అందజేసి కుటుంబాన్ని పరామర్శించారు. తదుపరి గ్రామంలో రూ. 12 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించి, చిన్నారులకు నాణ్యమైన విద్య, పోషకాహారం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. అనంతరం ధర్మారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 34 మంది లబ్ధిదారులకు రూ. 34 లక్షల విలువైన కళ్యాణలక్ష్మి చెక్కులు, 73 మంది లబ్ధిదారులకు రూ. 24,08,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు,వివిధ శాఖల అధికారులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# లద్నాపూర్ ఎల్లమ్మ ఆలయంలో అర్ధరాత్రి చోరీ..

రామగిరి, జూలై 21 (ప్రజాజ్యోతి) పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలోని ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం అర్ధరాత్రి దొంగలు చోరీకి పాల్పడటం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. గుర్తు తెలియని దుండగుడు ఆలయ ప్రధాన ద్వారాలను పగులగొట్టి లోపలికి ప్రవేశించి, అమ్మవారికి అలంకరించిన విలువైన ఆభరణాలతో పాటు హుండీలో భక్తులు సమర్పించిన నగదును అపహరించి పరారయ్యాడు. బుధవారం ఉదయం ఆలయానికి వచ్చిన గ్రామస్థులు ప్రధాన ద్వారాలు ధ్వంసమైనట్లు గుర్తించి వెంటనే ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలకు సమాచారం అందించారు. అనంతరం గౌడ సంఘం నాయకుడు పొన్నం సత్యనారాయణ గౌడ్ రామగిరి పోలీసులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న రామగిరి పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఘటనపై పరిశీలన చేపట్టారు. చోరీ జరిగిన తీరును



పరిశీలించి ఆధారాలు సేకరించిన పోలీసులు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించినట్లు తెలిసింది. ఆలయంలో చోరీ జరిగిన విషయం తెలిసి గ్రామస్థులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ దేవత ఆలయంలోనే దొంగతనం జరగడం బాధాకరమని, నిందితులను త్వరగా గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# సఫాయి అప్నా... భీమారీ భగావో" పోస్టర్ ఆవిష్కరించిన మేయర్, కమీషనర్



కరీంనగర్ కార్పొరేషన్, జులై 21(ప్రజా జ్యోతి ):- వర్షాకాలం సీజనల్, అంటువ్యాధుల నివారణే లక్ష్యంగా "సఫాయి అప్నా... భీమారీ భగావో"ను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ప్రత్యేక కార్యక్రమం నేపథ్యంలో మంగళవారం కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, పారిశుధ్య, ఎన్విరాన్మెంటల్ అధికారులతో కలిసి కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జూలై 31 వరకు కొనసాగనున్న ఈ కార్యక్రమం లో నగర వ్యాప్తంగా ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌ను విస్తృతంగా నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా నగరపాలక సంస్థ ఆద్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ సంధర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ను ప్రారంభం చేసి నగర వ్యాప్తంగా రోజువారీ పారిశుధ్య పనులను మరింత సమర్ధవంతంగా అమలు చేస్తామన్నారు. నగర ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల భాగస్వామ్యం తో నగరంలోని జీ. విపి పాయింట్లు, మార్కెట్లు, బస్టాండ్, రైల్వే స్టేషన్లు, ఇతర పబ్లిక్ ప్రదేశాల్లో స్పెషల్ డ్రైవ్ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా నీటి గుంటలను తొలగించి, చెత్త చెదారం లేకుండ నగర పరిసరాలను పరిశుభ్రం చేస్తామన్నారు. నగరంలోని డ్రైనేజీల్లో స్టిల్టును తొలగించి.. సీజనల్ వ్యాదులు ప్రభలకుండా దోమల నివారణకు యాంటీ లార్వా ఆపరేషన్లు, ఫాగింగ్, స్ప్రేయింగ్ చేయడం జరుగుతుందన్నారు. కమ్యూనిటీ ఎంగేజ్ మెంట్ ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ కమ్యూనికేషన్ లో భాగంగా నగరంలోని పాఠశాలలు, కళాశాలలు, వెల్ఫేర్ గ్రూపులు, హోటల్లు రెస్టారెంట్ల అసోసియేషన్లు, మార్కెట్ల అసోసియేషన్ల సభ్యులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి... నగర పరిశుభ్రత, సోర్స్ లెవల్ సెగ్రిగేషన్, హాండ్ వాషింగ్, వ్యర్థాల నిర్వహణ తదితర అంశాల పై దిశా నిర్దేశం చేస్తూ... నగర పరిశుభ్రత పై అవగాహన పరచడం జరుగుతుందని తెలిపారు. అంతే కాకుండా నగర వ్యాప్తంగా డ్రైనేజీల్లో సిల్ట్, చెత్తా చెదారం తొలగించి వర్షపు నీరు ఎక్కడ నిలువకుండ చర్యలు తీస్కోవడం జరుగుతుందని తెలిపారు. ?ఓపెన్ ప్లాట్లను గుర్తించి శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. కెపాసిటి బిల్డింగ్‌డ వెల్ఫేర్ ఆఫ్ సానిటేషన్ లో బాగంగా కార్మికులకు పారిశుధ్య నిర్వహణ, తడి పోడి చెత్త వేరు, డోర్ టూ డోర్ చెత్త సేకరణ, సెగ్రిగేషన్, పిపిఈ కిట్ల వినియోగం పై పూర్తి స్థాయి అవగాహన శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలోని స్లమ్ ఏరియాల పై ప్రత్యేక దృష్టి పెట్టి సంబంధిత వాడల్లో 100 % శాతం డోర్ టూ డోర్ చెత్త సేకరణ, ప్రతి రోజు మెరుగైన పారిశుధ్య నిర్వహణ పనులు సక్రమంగా జరిగేలా చర్యలు తీస్కోవడం జరుగుతుందని తెలిపారు. నగరంలో మరుగు దొడ్ల నిర్వాహణ సక్రమంగా చేపట్టడంతో పాటు పబ్లిక్, కమ్యూనిటీ టాయిలెట్ల పరిశుభ్రంగా ఉంచి...వాటి మరమ్మతులు పనులు చేపడుతామని తెలిపారు. పబ్లిక్ కమ్యూనిటీ మరుగు దొడ్ల వద్ద వాటి వినియోగం పై ప్రజా అవగాహన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. పట్టణ పరిదిలోని చెరువులు కుంటల పరిసర ప్రాంతాలను శుభ్రం చేయడం తో పాటు పెద్ద పెద్ద నాళాలు, కాలువల్లో కలుపు మొక్కలు తొలగించి గార్బేజ్ తొలగిస్తామని తెలిపారు. స్పెషల్ ఫోకస్ లో బాగంగా నగరంలోని పార్కులు, హెరిటేజ్ ప్రదేశాలు, స్ట్రీట్ ఫుడ్ ఏరియాలు, మార్కెట్ ఏరియాలలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ పనులు సమర్ధవంతంగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అంతే కాకుండా పట్టణ ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో కూడ విద్యార్థులు, సంబంధిత ఉద్యోగులు సహకారంతో ప్రత్యేక పరిశుభ్రతా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. "నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరమైన నగరంగా తీర్చిదిద్దడంలో నగర ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకం అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వర్షాకాలంలో వ్యాపించే సీజనల్ వ్యాదుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పిలపు నిచ్చారు. నగరపాలక సంస్థ పాలకవర్గ సభ్యుల సహాకారంతో నగర వ్యాప్తంగా జూలై 31 వరకు చేపట్టబోయే ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ కార్యక్రమాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కరీంనగర్ నగరాన్ని క్లీన్ సిటీగా మార్చేందుకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని పిలుపు నిచ్చారు. ?ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆదనపు కమీషనర్లు ఆయాజ్, సువార్త, అసిస్టెంట్ కమీషనర్ రాజమనోహర్, డీఈ లచ్చిరెడ్డి, వెటర్నరీ ఆఫీసర్ దుర్గా ప్రసాద్ రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్లు స్వామీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీరు--రోడ్ల సమస్యలు పరిష్కరించాలి

## – మున్సిపల్ చైర్మన్ కు వినతిపత్రం



జమ్మికుంట, జూలై 21(ప్రజా జ్యోతి): జమ్మికుంట మున్సిపాలిటి పరిధిలోని 5వ వార్డులో నెలకొన్న తాగునీటి కొరత, దెబ్బతిన్న రోడ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వార్డు ప్రజలు, స్థానిక నాయకులు మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ దిలీప్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో 5వ వార్డులో చాలా రోజులుగా తాగునీటి సరఫరా సక్రమంగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. తాగునీటి కోసం మహిళలు, వృద్ధులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొనడంతో పాటు రోజువారీ అవసరాలకు కూడా నీటి కొరత తీవ్రంగా ప్రభావం చూపుతోందని వివరించారు. వార్డులోని ప్రధాన రహదారులు, అంతర్గత వీధులు దెబ్బతిని గుంతలమయంగా మారడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వర్షాలు కురిసిన సమయంలో రోడ్లపై నీరు నిలిచి బురద పేరుకుపోవడంతో ప్రజలకు మరిన్ని కష్టాలు ఎదురవుతున్నాయని, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ వంటి వాహనాలు కూడా సకాలంలో చేరేందుకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సమస్యలను అత్యవసరంగా పరిగణించి తాగునీటి సరఫరాను క్రమబద్ధీకరించడంతో పాటు దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని చైర్మన్‌ను కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ దిలీప్ స్పందిస్తూ, సంబంధిత అధికారులతో కలిసి 5వ వార్డులోని సమస్యలను పరిశీలించి, తాగునీటి సరఫరా మెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, రోడ్ల అభివృద్ధి పనులను కూడా ప్రాధాన్యతతో చేపట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు ప్రజలు, స్థానిక నాయకులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. మీ వద్ద ఫోటో ఉంటే, దానికి సరిపోయే ఈనాడు శైలి పెద్ద హెడ్డింగ్, సబ్ హెడ్డింగ్, ఫోటో క్యాప్షన్ కూడా సిద్ధం చేసి ఇస్తాను.

# ఎల్‌నినో ప్రభావంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన



కొనరావుపేట, జూలై. 21(ప్రజాజ్యోతి)ఎల్ నినో ప్రభావం పైగ్రామ సర్పంచ్ మస్కూరి కాశీరాం అధ్యక్షతన గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రైతులు పండించాల్సిన పంటలు, ప్రభుత్వ సబ్సిడీలపై అవగాహన కల్పించారువిబిజి రాంజీఉపాధి హామీ పథకంలో భాగంగా భూగర్భ జలాలను పెంచే ఇంకుడు గుంత, ఫారంపాండ్, బోర్‌వెల్ రీఛార్జ్ పిట్, మ్యాజిక్ డ్రైన్ వంటి నిర్మాణాల గురించి, వాటికి అందే ప్రోత్సాహకాల గురించి ప్రజలకు వివరించారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, ఏఈఓ రమేష్, పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ, ఏఎన్ఎం సరిత, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా భీమ్ ఆర్మీ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## – భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్..

సిరిసిల్ల టౌన్ జూలై 21(ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో భీమ్ ఆర్మీ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించినట్లు భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ భీమ్ ఆర్మీ స్థాపన నుంచి సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ, బహుజన హక్కుల సాధన, విద్యార్థులు, యువత అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. దేశంలో రాజ్యాంగ విలువలను కాపాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనే భీమ్ ఆర్మీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో భీమ్ ఆర్మీ జెండాను ఆవిష్కరించి, మహనీయులకు నివాళులర్పించిన అనంతరం విద్యార్థులతో ప్రత్యేక అవగాహన సభ నిర్వహించామని తెలిపారు. విద్యార్థులు కేవలం ఉద్యోగాల కోసమే కాకుండా రాజ్యాంగం, సామాజిక బాధ్యతలు, మానవ హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రస్తుత దేశ, రాష్ట్ర పరిస్థితుల్లో



యువత రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు వచ్చి సామాజిక మార్పుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అన్యాయం, వివక్ష, అణచివేతకు వ్యతిరేకంగా చట్టబద్ధంగా, ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడాలని అన్నారు. భీమ్ ఆర్మీ మరింత బలోపేతం కావడానికి యువత, విద్యార్థులు, మహిళలు, మేధావులు పెద్ద ఎత్తున సంస్థలో చేరి బహుజన సమాజ అభ్యున్నతికి తమ వంతు కృషి చేయాలని దొబ్బల ప్రవీణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ నాయకులు, హరీష్ , కిరణ్ , మహేష్, వేణు, రాకేష్, నరేష్, సృజన,కావ్య కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారంలో కేటీఆర్ కు ఘన స్వాగతం

## – గజమాలతో సత్కారం



ధర్మారం,జులై 21(ప్రజా జ్యోతి న్యూస్): ధర్మారం మండలంలోని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తోపాటు బిఆర్ఎస్ శ్రేణులు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను గజమాలతో ఘనంగా సత్కరించారు. మంచిర్యాల జిల్లా లక్షెట్టి పేట లో జరిగే రైతు సదస్సుకు వెళుతున్న కేటీఆర్ కు మార్గం మధ్యలో ధర్మారంలో పార్టీ నాయకులు స్వాగత ఏర్పాట్లు చేశారు. సీఎం కేటీఆర్,సీఎం కేటీఆర్ అంటూ ఫ్లెక్సీ ప్లకార్డులు పట్టుకొని నాయకులు నినాదాలు చేశారు. బిఆర్ఎస్ కార్యకర్తల మధ్య కాన్వాయ్ తో అంబేద్కర్ చౌరస్తాకు చేరుకున్నారు. ఆయనకు మహిళా కార్యకర్తలు బతుకమ్మలతో స్వాగతం పలికి వీర తిలకం దిద్దారు. క్రేన్ వద్దకు చేరుకోగానే ప్యాక్స్ చైర్మన్ బలరాం రెడ్డి కేటీఆర్ కు గజమాలను వేసి సన్మానించారు .అనంతరం లక్షెట్టిపేటకు తన కాన్వాయ్ లో కేటీఆర్ బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మేడారం సింగల్ విండో చైర్మన్ ముత్యాల బలరామిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు, మహిళలు, బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# రోడ్డుపై బురద.. వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి



వీణవంక, జూలై 21 (ప్రజాజ్యోతి )ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా పలు రహదారులపై బురద పేరుకుపోయి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు బురదపై ప్రయాణించే సమయంలో వాహనాలు అదుపుతప్పి స్కిడ్ అయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంది. గతంలో కూడా రోడ్డుపై బురద కారణంగా వాహనాలు స్కిడ్ అయి పలువురు తీవ్రంగా గాయపడిన, కొందరు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో వాహనదారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ప్రజా జ్యోతి విజ్ఞప్తి చేస్తోంది. వాహనాలను అధిక వేగంతో నడపకుండా నెమ్మదిగా ప్రయాణించాలి. బురద ఉన్న ప్రాంతాల్లో ఆకస్మికంగా బ్రేకులు వేయకుండా జాగ్రత్తపడాలి. ముఖ్యంగా రాత్రి వేళల్లో, వర్షం పడుతున్న సమయంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచిస్తోంది. "మీ కుటుంబం కోసం... మీ ప్రాణాల కోసం... నెమ్మదిగా వెళ్లండి -- సురక్షితంగా గమ్యానికి చేరుకోండి."



## మున్సిపల్ నర్సరీలలో పూల, పండ్ల మొక్కల కొరత

### డ్యాం నర్సరీని పరిశీలించిన కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, యాదగిరి సునీల్ రావు



కరీంనగర్ కార్పొరేషన్, జులై 21(ప్రజా జ్యోతి ):- కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని నర్సరీల నిర్వహణ తీరుపై బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్,మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నగరంలోని డ్యామ్ వద్ద ఉన్న మున్సిపల్ నర్సరీలను స్వయంగా సందర్శించి, క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... గత ఆరు సంవత్సరాల క్రితం పట్టణ ప్రకృతి వనాల ఏర్పాటులో భాగంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఈ నర్సరీలు ప్రస్తుతం పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. గతంలో ఎంతో అద్భుతంగా, పచ్చదనంతో కళకళలాడిన ఈ నర్సరీలలో ఇప్పుడు సరైన నిర్వహణ లేక వెలవెలబోతున్నాయని అన్నారు. ప్రస్తుత వర్షాకాలం నేపథ్యంలో, రాబోయే మాసంలో పట్టణ ప్రజలకు ప్రతి ఇంటికి కనీసం మూడు పూల, పండ్ల మొక్కలను పంపిణీ చేయాల్సి ఉందని అయితే, ప్రజలకు అందించాల్సిన మొక్కల పెంపకంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పేర్కొన్నారు,నర్సరీల్లో మొక్కల కొరత స్పష్టంగా కనిపిస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మొక్కల పెంపకం, పంపిణీ కోసం ఎటువంటి ముందస్తు సన్నాహాలు చేయకపోవడంపై అక్కడి సిబ్బందిని ఆయన నేరుగా ప్రశ్నించారు. ఈ ఏడాదైనా ప్రజలకు మొక్కలు అందించేందుకు ఎందుకు చర్యలు తీసుకోలేదో, గతంలో జరిగిన విధంగా పంపిణీ ఎందుకు నిలిచిపోయిందో కారణాలు అడిగి తెలుసుకున్నారు. నర్సరీల దుస్థితిని గమనించిన వెంటనే మున్సిపల్ ఉన్నతాధికారులతో ఆయన మాట్లాడారు. నర్సరీలలో ఉన్న లోటుపాట్లను వెంటనే సరిదిద్దాలని, గత వైభవాన్ని తీసుకురావాలని ఆదేశించారు. త్వరలోనే మున్సిపల్ అధికారులతో కలిసి నర్సరీల నిర్వహణపై కార్పొరేషన్ స్థాయిలో మేయర్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. గతంలో మాదిరిగానే నర్సరీలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి, కరీంనగర్ ప్రజలందరికీ తగినన్ని పూల మరియు పండ్ల మొక్కలు సకాలంలో అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పచ్చదనం పెంపొందించే ఈ కార్యక్రమంలో ఇకపై ఎలాంటి అలసత్వం వహించినా ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

### కాలేశ్వరం ప్రాజెక్టు నీళ్లు. కరీంనగర్ జిల్లాకు వచ్చినట్లయితే...

# నేను ముక్కు భూమికి రాకుతా

- మాజీ మంత్రులు హరీష్ రావు. కేటీఆర్ లకు సవాల్ విసిరిన.
- ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు.





కాల్వ శ్రీరాంపూర్ జూలై 21 (ప్రజా జ్యోతి) కాలేశ్వరం ప్రాజెక్టు నీళ్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు వచ్చినట్లయితే నేను నా ముక్కును భూమికి రాచుతా. అని పెద్దపల్లి శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు హరీష్ రావు కేటీఆర్ లకు సవాల్ విసిరారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెద్దరాత్ పల్లి గ్రామంలో. మంగళవారం రోజున బస్సుప్రారంభించారు. మండల కేంద్రమైన శ్రీరాంపూర్ తోపాటు తారుపల్లి. మీర్జంపేట్. మల్యాల . గ్రామాల్లో. సుమారు ఐదు కోట్ల.నిధులతో చేపట్టే పనులను .శంకుస్థాపన చేశారు .పూర్తి అయిన పనులను ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. కాలేశ్వరం నీళ్లను కరీంనగర్ జిల్లాకు కాకుండా పలుచోట్లకు తరలిస్తుంటే ఏ ఒక్కఎమ్మెల్యే నోరుమెతపలేదని అన్నారు .అబద్ధాలు మాట్లాడుతూ ప్రజలను పక్కత్రోవ పట్టిస్తున్నారని అది ప్రజలు గుర్తించాలని సూచించారు. ఎలినోవా కారణంగా వర్షాలు పడే పరిస్థితి లేదని. వారికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. తహసిల్దార్ రాముడు. ఏవో సంధ్య. మాజీ జెడ్పిటిసి లంక సదయ్య. వ్యవసాయ మార్కెట్ చైర్మన్. రామిడి తిరుపతిరెడ్డి. సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి. లతోపాటు వివిధ గ్రామాల సర్పంచులు. మాజీ సర్పంచులు. మాజీ ఎంపిటిసిలు .సింగల్ విండో డైరెక్టర్లు .వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ డైరీ చైర్మన్ డా. చలిమెడ రాజేశ్వర్ రావు కి ప్రతిష్టాత్మక డాక్టరేట్: ఘనంగా సత్కరించిన యాదగిరి సునీల్ రావు



కరీంనగర్ కార్పొరేషన్, జులై 21(ప్రజాజ్యోతి ):- అమెరికాకు చెందిన మేరీల్యాండ్ యూనివర్సిటీ నుండి ప్రతిష్టాత్మక గౌరవ డాక్టరేట్ అందుకున్న కరీంనగర్ డైరీ చైర్మన్ చలిమెడ రాజేశ్వరరావు ను సప్తగిరి కాలనీలోని తన నివాసంలో... బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గత 40 సంవత్సరాలుగా కరీంనగర్ డైరీని విజయపథంలో నడిపిస్తూ, పాడి పరిశ్రమలో ఆయన చేసిన విప్లవాత్మకమైన కృషికి, విశేష సేవలకు గుర్తింపుగానే మేరీల్యాండ్ యూనివర్సిటీ ఈ గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేయడం జరిగిందని సునీల్ రావు కొనియాడారు. వేలాది మంది పాడి రైతుల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తూ, వారికి సన్మార్గం చూపుతూ కరీంనగర్ డైరీకి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడంలో రాజేశ్వరరావు పాత్ర ఎనలేనిదని ప్రశంసించారు. ఇదే రెట్టించిన ఉత్సాహంతో రాబోయే రోజుల్లో కరీంనగర్ డైరీ పేరును దేశవ్యాప్తంగా మారుమ్రోగేలా మరింతగా కృషి చేయాలని, పాడి పరిశ్రమ అభివృద్ధికి మరిన్ని నూతన కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షిస్తూ, డాక్టరేట్ పొందిన శుభ సందర్భంగా రాజేశ్వరరావు కు సునీల్ రావు తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# సర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి,

### - సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్

ఎండపల్లి, జూలై 21, ప్రజా జ్యోతి, భారత ఎన్నికల సంఘం ఓటర్ జాబితాలో సవరణ కోసం తీసుకొచ్చిన సర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ , అన్నారు, మంగళవారం ఎండపల్లి మండలంలోని ముంజంపల్లి మారేడుపల్లి గ్రామాలలో జరుగుతున్న సర్ ప్రక్రియను మంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఓటర్ నమోదు వివరాలను అధికారం అడిగి తెలుసుకుని కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచించారు, ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఓటర్ జాబితాలో సవరణ కోసం తీసుకువచ్చిన ప్రక్రియలు ప్రతి ఒక్కరు భాగస్వాములై ఓటు హక్కును కాపాడుకోవాలన్నారు ,ప్రతి ఓటరు అధికారులకు పూర్తిస్థాయి సమాచారం ఇవ్వాలని కోరారు ఓటర్ నమోదు కావలసిన వివరాలను అందించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు, అనంతరం ముంజంపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఐదు లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన వంటగదిని మంత్రి ప్రారంభించారు విద్యార్థులతో కలిసి మొక్కను నాటారు, ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు ,మండల అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు,



# మహిళా సభ -- మహిళా శక్తితో ఆదర్శ గ్రామాన్ని నిర్మిద్దాం



**జగిత్యాల రూరల్, జూలై 21,(ప్రజజ్యోతి):** తాటిపెల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధి, మహిళా సాధికారత మరియు సమాజ పురోగతిని లక్ష్యంగా చేసుకొని "మహిళా శక్తితో ఆదర్శ గ్రామాన్ని నిర్మిద్దాం" అనే నినాదంతో మహిళా సభ నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామ అభివృద్ధిలో తమ పాత్రను మరింత బలోపేతం చేయాలని సంకల్పించారు. మహిళల ఆర్థిక, సామాజిక మరియు విద్యా అభివృద్ధి ద్వారా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దవచ్చని సభలో వక్తలు పేర్కొన్నారు. స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ, బాలికల విద్య, ఆరోగ్యం, మహిళల స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలలో మహిళలు చురుకుగా పాల్గొని నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భవనంపై నుంచి పడి నిర్మాణ కార్మికుడు మృతి

**మేడిపల్లి,జూలై21 ప్రజా జ్యోతి** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో మంగళవారం జరిగిన ప్రమాదంలో భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా పామూరు మండలం వగ్గంపల్లి గ్రామానికి చెందిన బల్లారపు రవీంద్ర (31) ఉపాధి నిమిత్తం కొండాపూర్ గ్రామంలో నివాసముంటూ నూతనంగా నిర్మిస్తున్న భవనంపై ఎలివేషన్ పనులు చేస్తున్న క్రమంలో సుమారు 25 అడుగుల ఎత్తులో ఉన్న స్కాఫోల్డింగ్ (పరాంచా) చెక్కపై నుంచి ప్రమాదవశాత్తు కిందపడిపోయాడు. ప్రమాదంలో కుడి తొడ భాగంలో తీవ్ర గాయమై అధిక రక్తస్రావం కావడంతో ఘటనాస్థలంలోనే మృతి



చెందాడు. మృతుడి తండ్రి బల్లారపు నర్సయ్య ఫిర్యాదు మేరకు మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి దోడ రంజిత్ రెడ్డి



**(కోరుట్ల రూరల్, ప్రజా జ్యోతి, జూలై 21)** కోరుట్ల మండలంలోని ధర్మారం గ్రామంలోని బోండ్ల మానసకు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ద్వారా మంజూరైన 20 వేల రూపాయల చెక్కును సర్పంచ్ దోడ రంజిత్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పట్ల ప్రజలు అవగాహన పెంచుకొని అర్హులైన ప్రతి ఒక్కరు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గణేష్, పంచాయతీ కార్యదర్శి , వార్డ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# రేచపెల్లి మేడారం తండాలో ఘనంగా లంబాడీల 'తీజ్' ఉత్సవాలు

**సారంగాపూర్, జూలై 21 (ప్రజా జ్యోతి):** సారంగాపూర్ మండలంలోని రేచపెల్లి గ్రామ పరిధిలోని మేడారం తండాలో లంబాడీ (బంజారా) గిరిజనులు తీజ్ ఉత్సవాలను మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. తమ ఆరాధ్య దైవాలను స్మరిస్తూ, సంప్రదాయ పద్ధతిలో ఈ వేడుకలను జరిపారు. పంటలు పండాలని ప్రత్యేక పూజలు ప్రతి ఏటా వర్షాకాలంలో నిర్వహించే ఈ తీజ్ పండుగలో భాగంగా తండావాసులు ప్రత్యేక పూజలు చేశారు. సకాలంలో వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండాలని, అలాగే గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని లంబాడీ యువతులు, మహిళలు మొక్కులు చెల్లించుకున్నారు. రంజితమైన లంబాడీ నృత్యాలుఈ వేడుకల్లో భాగంగా లంబాడీ యువతులు తమ సాంప్రదాయ దుస్తులు ధరించి చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తండా వీధుల్లో సాంప్రదాయ గీతాలు ఆలపిస్తూ, చప్పట్లతో లయబద్ధంగా చేసిన నృత్యాలు అలరించాయి. హాజరైన ప్రముఖులుఈ ఉత్సవాల్లో పలువురు ప్రజాప్రతినిధులు,



ప్రముఖులు పాల్గొని గిరిజనులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ భూక్య సరళ, సర్పంచ్ భూక్యా భారతి చిరంజీవి, మాజీ ఎంపీటీసీ భూక్యా లావణ్య, ఉపసర్పంచ్ గద్దర్, మాజీ సర్పంచ్ భూక్యా అరుణ్ ప్రకాష్, పురుషోత్తం, బేర మహేష్ తదితరులు పాల్గొన్నారు. తండా ప్రజలు పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేశారు.

# ఎల్‌నినో నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన



**మేడిపల్లి,జూలై 21 ప్రజా జ్యోతి** మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామంలో ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా ప్రత్యామ్నాయ ఉద్యాన పంటల ప్రణాళిక, ఆయిల్‌పామ్, కూరగాయల సాగు, డ్రిప్ సేద్య పరికరాల వినియోగంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల డివిజన్ ఉద్యాన అధికారి బి. మంజువాణి మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల్లో తక్కువ నీటితో అధిక దిగుబడి ఇచ్చే కూరగాయలు, పండ్లు, పూలు, మల్బరీ, ఉల్లి వంటి ఉద్యాన పంటలను సాగు చేయాలని సూచించారు. వరి సాగుకు బదులుగా ఆయిల్‌పామ్ సాగు చేపట్టాలని, దీనికి ప్రభుత్వం మొక్కలు, డ్రిప్ పరికరాలు, మల్చింగ్, ఫామ్‌పాండ్‌ల నిర్మాణానికి వివిధ రకాల రాయితీలు అందిస్తున్నట్లు తెలిపారు. సూక్ష్మ సేద్య విధానాలతో నీటి వినియోగాన్ని తగ్గించి అధిక ఆదాయం పొందవచ్చని రైతులకు వివరించారు. గ్రామ సర్పంచ్ భూమేష్ మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి ద్వారా ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి లాభాలు పొందాలని కోరారు. కార్యక్రమంలో ఉమామహేశ్వర ఎఫ్‌పీసీఎల్ సీఈఓ, డైరెక్టర్లు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# అటవీ భూమిని అక్రమంగా చదును చేస్తున్న ఇద్దరు వ్యక్తులు బైండ్ ఓవర్



**భీమారం జులై 21 ప్రజా జ్యోతి** జగిత్యాల జిల్లా భీమారం మండలం ఒడ్యాడ్ గ్రామానికి చెందిన బత్తుల ఆశీర్వాదం, బత్తుల స్వామి అనే ఇద్దరు వ్యక్తులు ఒడ్యాడ్ బీట్, గోవిందారం సెక్షన్ పరిధిలోని అటవీ భూమిని అక్రమంగా చదును చేసి ఆక్రమించే ప్రయత్నం చేసినందుకు వీరిద్దరిని మండల తహసీల్దార్ వరందన్ ఎదుట మంగళవారం ఫారెస్ట్ అధికారులు బైండ్ ఓవర్ చేశారు. ఈ కార్యక్రమంలోఎఫ్ ఆర్ ఓ. పద్మారావు, ఎఫ్ ఎస్ ఓ. సుబ్బారావు, ఎఫ్ బి ఓ. రాజేశం, తదితరులు పాలొన్నారు.

# భూభారతి రీసర్వేతో భూ వివాదాలకు చెక్

## -- తహసీల్దార్ నరేష్



**కొడిమ్యాల, జూలై 21 (ప్రజాజ్యోతి):** భూభారతి రీసర్వే ద్వారా భూముల హద్దులు శాశ్వతంగా నిర్ధారించి భూ వివాదాలకు పరిష్కారం లభిస్తుం దని తహసీల్దార్ నరేష్ అన్నారు. మండలం పోతారం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. జియో కోఆర్డినేట్ల ఆధా రంగా ఎల్‌పీఎం మ్యాప్‌లు రూపొందిస్తామని, రైతులు అవసరమైన పత్రాలతో రీసర్వేకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో భగవాన్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే దేవరావు, మండల సర్వేయర్ తిరుపతి, గ్రామ పాలనాధికారి అంజలి, గ్రామపంచాయతీ కార్యదర్శి, రైతులు పాల్గొన్నారు.